# పద్ధతి



ఎల్.ఆర్.స్వామి

పదవీ విరమణ చేసినా, సూర్యుని "పొగరు" ఇంకా తగ్గలేదు.

పలకరింపుగా నవ్వే వాళ్ళనీ, మాట్లాడేవాళ్ళనీ, పట్టించుకోకుండా గబగబా ఇంజనీర్ గదివేపు నడిచాను.

నా ఒళ్ళు మండిపోతోంది. మాటీ, పోటీగా మా అమ్మాయి అన్న మాటలు, చెవిలో గింగురుమంటున్నాయి.

"మా ఇంటి కొళాయి కనెక్షన్ తాలూకు కాగితాలేవో మీ దగ్గర ఉన్నాయట కదా?" అమ్మాయి అడిగింది. ఆయన అవి లెమ్మన్నారు.

ప్రశ్నార్థకంగా అమ్మాయివేపు చూశాను.

"ఆయనకి తెలిసిన వారెవరో ఉన్నారట. వెంటనే కనెక్షన్ ఇప్పిస్తానన్నారట."

సూదితో పొడిచినట్లయింది నాకు కొళాయి కనెక్షన్ ఇప్పించలేకపోయిన నా చేతకాని తనాన్ని ఎత్తిపొడుస్తోందని అర్థమైంది.

అల్లుడు ఇల్లు కట్టుకుంటున్నాడు. కొళాయి కనెక్షన్‌కి దరఖాస్తు పెట్టుకున్నాడు. వెంటనే కనెక్షన్ వచ్చేట్లు చూడమని, నీటి సరఫరా విభాగంలో ఉన్నతాధికారిగా రిటైర్ అయిన నాకు చెప్పి నెల రోజులైంది.

నాలుగయిదు సార్లు వెళ్ళి ఉంటాను ఆఫీసుకి.

"ఈ చిన్న పని గురించి మీరు పనిగట్టుకుని రావాలేంటండీ" మొన్న వెళ్ళినప్పుడు అన్నారు నా మాజీ సహోద్యోగులు. "మేమంతా ఉన్నాం కదండీ"

"మీరు అక్కడే పనిచేసి రిటైర్ అయ్యారు కనుక పని తొందరగా అవుతుందని మీకు ఇచ్చారట డాడీ."

అమ్మాయి గొణిగింది. "ఆయనకీ తెలిసిన వాళ్ళు ఉన్నారట." పట్టరాని కోపంతో బయలుదేరాను ఆఫీసుకి. ఇంజనీర్‌ని కలవాలి.

"ఇప్పుడు లోనికి వెళ్ళటానికి వీలు లేదండి..." చెయ్యి అడ్డం పెట్టాడు బంట్రోతు.

"నేను..."

"నాకు తెలుసు. అతనన్నాడు. ఇప్పుడు లోనికి వెళ్ళటానికి వీలు లేదంతే."

చేసేదేమీ లేక గోడవారగా ఉన్న బెంచీమీద కూలబడ్డాను. కోపంతో కందిపోయిన నా మొహంలో కనిపించింది పశ్చిమాన అస్తమిస్తున్న సూర్యుడు పదవిలో ఉన్నప్పుడు అతని తీక్షతకు భయపడి అణిగి, మణిగి ఉన్న జనాలు నిర్భయంగా రోడ్డుమీద తిరుగుతున్నారు.



**బాడీ గార్డు**

జేబా సయ్యద్ జా(ఫీని కిక్ కొట్టి ఇప్పుడు హ్యాపీగా 'బాడీ గార్డ్' షూటింగ్‌లో హీరో జాకీ ష్రఫ్‌తో నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడడమే కాదు సినిమా పేరు 'బాడీగార్డు' అయితే కావచ్చుకానీ, నా 'బాడీ'కి మాత్రం సరయిన 'గార్డు' జాకీయే .. అందరికీ చెప్తోందట ఈ 'కుమారి' అయిన శ్రీమతి.

"తిరిగి, తిరిగి కాళ్ళు అరిగిపోయాయనుకో" నా పక్కనే కూర్చున్న ఆయన అన్నాడు. "ఈ రోజన్నా పని అయిపోతే బాగుండును."

"ఇన్నిసార్లు తిరిగే బదులు పనిజరిగే మార్గం చూసుకోవచ్చు కదా?" అతని స్నేహితుడు అడిగేడు.

"ఈ రోజు అయిపోతుందిలే. ఓ పెద్దాయనతో సిఫార్సు చేయించాను".

"అయితే మీ పని అయినట్లే." అతని స్నేహితుడు పెదవి విరిచాడు. "ఒకసారి మా వాడు ఇలాగే సిఫార్సు చేయిస్తే ఫైల్ కనిపించలేదన్నారు... మహానుభావులు!"

నేను గతుక్కుమన్నాను. ఆ సంఘటన జరిగినప్పుడు ఇంచార్జి ఇంజనీర్ నేనే.

"ఇక్కడ కూర్చున్నారేంటి సార్?"

ఫైల్ తీసుకొచ్చిన గుమాస్తా నన్ను చూసి ఆగాడు. "ఓ మీ అల్లుడిగారి కొళాయి కనెక్షన్ గురించి కాబోలు పదండి. ఇంజనీర్ దగ్గరకెళదాము."

అతనితోపాటు లోనికి వెళ్ళాను.

"ఇప్పుడు ఎండాకాలం కదా?" ఇంజనీర్ అన్నారు. "వేసవిలో కొత్త కనెక్షన్లు ఇవ్వరనే సంగతి మీకు తెలుసు కదా?"

"నిజమే కానీ" తప్పనిసరి పరిస్థితులలో ఇస్తూ ఉంటాం కదండీ?"

"దానికి కొన్ని పద్ధతులున్నాయి కదా?" ఇంజనీర్ ఓ సిగరెట్టు వెలిగిస్తూ అన్నాడు. "మీరు అమర్చిన పద్ధతులేమీ మార్చలేదు. తు.చ. తప్పక పాటిస్తున్నాం. అవేవో కానివ్వండి. రేపు ఆర్డర్ తీసుకొందురు గాని" అతను ఫైల్ వైపు దృష్టి మళ్ళించాడు.

ఇంజనీర్ ఉద్దేశం నాకర్థమైంది. అప్పుడు ఆలస్యం చెయ్యలేదు. అంతా పద్ధతి ప్రకారం చేశాను.

మరునాడు ఆఫీసుకి వెళ్ళగానే ఇంజనీర్ చాలా మర్యాద చేశాడు. కొళాయి కనెక్షన్ ఆర్డర్ ఇచ్చాను. దానితోపాటు ఓ రసీదు కూడా ఇచ్చారు.

"ఆ రసీదు ఏంటని ఆశ్చర్యపోతున్నారా?" ఇంజనీర్ అన్నాడు. మీరు నిన్న మా గుమస్తాకిచ్చిన డబ్బు అనాథ శరణాలయంలో కట్టామండి. అదే ఆ రసీదు. అక్రమంగా మీరు ఆర్జించిన దాంట్లో వెయ్యోవంతైనా సద్వినియోగం చేయించగలిగాననేది నా సంతృప్తి."

తల వంచుకుని బయటకు వచ్చాను.

"పవరు", పొగరూ అణిగిన సూర్యుడు, మబ్బులతో కలిసి కులాసాగా పశ్చిమార్ణవం వైపు పయనిస్తున్నాడు. □□

